ఫేక్ అకౌంట్.. ఫోర్జరీ సిగ్నేచర్..

- ఏకంగా డీఈవో పేరిట ఎస్‌బీ ఖాతా తెరిచిన నిందితుడు
- దాని నుంచి ఇద్దరి బ్యాంకు అకౌంట్లకు నగదు బదిలీ
- ఇల్లెందులోని ఓ స్కూల్ నుంచి రూ.35 లక్షలు మళ్లింపు
- బ్యాంక్, స్కూళ్ల రికార్డులు పరిశీలించిన అకౌంట్స్ ఆఫీసర్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 9 : స్కూల్ గ్రాంట్ స్వాహా చేసిన కేసులో అధికారులు చేస్తున్న విచారణతో కళ్లు బైర్లు కమ్మే విషయాలు వెలుగుచూస్తున్నాయి. సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి.. ఏకంగా విద్యాశాఖాధికారి పేరిట ఒక ఫేక్ అకౌంట్ ఓపెన్ చేయడంతోపాటు డీఈవో సంతకాలను కూడా ఫోర్జరీ చేసి నగదును మళ్లించాడు.. ఇది ఒక్క ఖమ్మం జిల్లాలోని పాఠశాలలకే పరిమితం కాలేదు. భద్రాద్రి జిల్లాకూ పాకింది. ఆ జిల్లాలోని మరో పాఠశాల నుంచి రూ.లక్షలను దారి మళ్లించిన అంశాన్ని విచారణ అధికారులు గుర్తించి నివ్వెరపోయారు. రాష్ట్ర విద్యాశాఖకు చెందిన ఇద్దరు అధికారుల బృందం మంగళవారం చేసిన తనిఖీల్లో మరికొని విషయాలు వెలుగుచూశాయి.

ఆథరైజేషన్ లెటర్ లేకుండా..

పాత డీఈవో కార్యాలయం సమీపంలో ఉన్న కెనరా బ్యాంకులో పాఠశాలల అకౌంట్లు ఉన్నాయి. వీటితోపాటు డీఈవోది సింగిల్ నోడల్ ఏజెన్సీ అకౌంట్ ఉంది. ఈ అకౌంట్ కాకుండా ఫేక్ డాక్యుమెంట్స్ పెట్టి డీఈవో పేరుతో సేవింగ్స్ అకౌంట్‌ను ఓపెన్ చేశారు. డీఈవో ఆథరైజేషన్ లెటర్ లేకుండానే ఈ అకౌంట్‌ను ప్రారంభించారు. 2023 నవంబర్‌లో ఈ అకౌంట్ ఓపెన్ చేసినట్లు విచారణాధికారులు గుర్తించారు. డీఈవో సంతకాన్ని ఫోర్జరీ చేసి అందులోని నగదును రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తుల అకౌంట్లకు మళ్లించారు. అయితే నిందితుడు మిగిలిన పాఠశాలల సిగ్నేచర్లు కూడా ఫోర్జరీ చేశారు. అవి స్పెసిమెన్ సిగ్నచర్లతో సరిపోలలేదు. అయినప్పటికీ నగదును పేమెంట్ ప్రింట్ అడ్వైజ్ (పీపీఏ) ద్వారా తీసుకున్నట్లు అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చింది. సుమారు 10 పీపీఏలు ఫోర్జరీ చేసినట్లు రాష్ట్ర విద్యాశాఖకు చెందిన సీనియర్ కన్సల్టెంట్ విజయశంకర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ బాలజ యశంకర్ గుర్తించారు.

ఇల్లెందు స్కూల్ నుంచి..

ఖమ్మంలోని స్కూళ్ల గ్రాంట్ స్వాహా కేసులో భద్రాద్రి జిల్లాలో సైతం అవకతవకలు జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఆ అనుమానాలు నిజమవుతూ ఇల్లెందులోని ఓ స్కూల్ నుంచి రూ.35 లక్షలు స్వాహా చేసినట్లు బ్యాంక్ ఖాతాల పరిశీలనలో వెల్లడైంది. ఈ రికార్డుల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. తొలుత డీఈవో కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖకు చెందిన విచారణాధికారులు.. ఎఫ్ఏవో, డీఈవోతో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. తర్వాత బూడిదంపాడు పాఠశాల, కారేపల్లి మోడల్ స్కూల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం బ్యాంక్ ఖాతాలను పరిశీలించి బ్యాంక్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. వీటన్నింటినీ ఉన్నతాధికారులకు నివేదించనున్నారు.

బ్యాంక్ అధికారులపైనా ఫిర్యాదు చేస్తా..

డీఈవో పేరుతో ఫేక్ అకౌంట్ ఓపెన్ చేయడంతో పాటు తనను సంప్రదించకుండానే నగదు బదిలీ చేయడం పట్ల బ్యాంక్ అధికారులపైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను. ఈ మొత్తం వ్యవహారంపై కలెక్టర్‌కు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతాను. నగదు లావాదేవీలపై ఎన్నో అనుమానాలున్నాయి. పోలీసుల విచారణలో ఒకటి రెండు రోజుల్లో ఎవరెవరి పాత్ర ఉందో తెలుస్తుంది.

–సోమశేఖరశర్మ, డీఈవో, ఖమ్మం

పోడు రైతు ఆత్మహత్యాయత్నం

- 15 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి దక్కదనే దిగులుతో..
- అడ్డదారిలో పట్టా పాస్‌బుక్ తెచ్చుకున్న కానిస్టేబుల్‌కు సీఐ వత్తాసు
- పోలీస్‌స్టేషన్‌కు నిత్యం పిలిపించి ఇబ్బందులకు గురిచేస్తున్న ఖాకీలు
- ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతు ప్రసాద్

రఘునాథపాలెం, జూలై 9 : పోడు చేసుకొని 15 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఓ యువ రైతుపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించడం.. ఆ భూమిని తమకు కాకుండా చేస్తుండడంతో మనస్తాపం చెందిన ఆ రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రజబ్ అలీనగర్‌లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. అలీనగర్‌కు చెందిన బోడా ప్రసాద్, లలిత దంపతులు గ్రామ పరిధిలోని 7 ఎకరాల భూమిలో 15 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఖమ్మం నగరానికి చెందిన లక్ష్మణ్ అనే కానిస్టేబుల్ ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం తెచ్చుకొని కొద్ది రోజులుగా ప్రసాద్ భూమి వద్దకు వెళ్లి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడు. దీంతో పోడు రైతు ప్రసాద్, కానిస్టేబుల్ లక్ష్మణ్‌లు రఘునాథపాలెం పోలీసులను ఆశ్రయించారు. పట్టాదారు పాస్ పుస్తకం తెచ్చుకున్న కానిస్టేబుల్ లక్ష్మణ్ అసలు ఈ గ్రామానికి చెందిన వాడు కాదని, పట్టా ఎలా వచ్చిందోో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై విచారణ చేపట్టిన సీఐ శ్రీహరి.. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులను నివేదిక కోరాడు. అటవీ శాఖ అధికారుల రికార్డు మేరకు కానిస్టేబుల్ లక్ష్మణ్‌కు పట్టా ఉన్నదని, బోడా ప్రసాద్ తాను సాగు చేసుకుంటున్న భూమిపై ఎలాంటి ఆధారాలు లేవన్నట్లుగా నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. దాని ప్రకారం కానిస్టేబుల్ లక్ష్మణ్‌కు న్యాయం చేసే క్రమంలో సీఐ తనను నిత్యం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులకు గురి చేసున్నట్లు బాధితుడు ప్రసాద్ ఆరోపించాడు. 20 రోజులుగా స్టేషన్‌కు పిలిపించి కూర్చోపెడుతున్నారని వాపోయాడు. అంతేకాక తాను స్టేషన్‌లో కూర్చున్న సమయంలో కానిస్టేబుల్ లక్ష్మణ్ కొందరు మనుషులను తీసుకెళ్లి తాను వేసిన పత్తి పంటను నాశనం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని స్టేషన్‌లో ఉన్న నేను తెలుసుకొని వెంటనే సీఐకి ఫోన్ చేసి తెలుపగా.. సదరు భూమి కానిస్టేబుల్ లక్ష్మణ్‌కు చెందింది కదా.. అంటూ సమాధానం ఇవ్వడంతోపాటు అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు వాపోయాడు.

భూమి దక్కదనే దిగులుతో...

ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి తమకు దక్కకుండా పోతోందని, సీఐ తనపై రౌడీషీట్, పీడీ యాక్ట్ నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడని మనస్తాపం చెంది తన భూమిలోనే ప్రసాద్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు భార్య లలిత ఆరోపించింది. సీఐ వేధింపులు తాళలేకనే తన భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ప్రసాద్ ఆమె వాపోయింది. దీనిపై ఎఫ్ఆర్వో రాధికను వివరణ కోరగా.. గతంలో ఎఫ్ఆర్‌సీ కమిటీ గ్రామ తీర్మానం చేసి కానిస్టేబుల్ లక్ష్మణ్ భార్య లావణ్యకు పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించినట్లు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బోడా ప్రసాద్‌కు భూమిపై ఎలాంటి ఆధార పత్రాలు లేవని పేర్కొన్నారు. ప్రసాద్ ప్రస్తుతం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా.. ప్రసాద్ భార్య లలిత తన భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు ప్రేరేపించిన రఘునాథపాలెం సీఐ శ్రీహరి, ఎఫ్ఆర్వో రాధిక, కానిస్టేబుల్ లక్ష్మణ్‌లపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌కు ఫిర్యాదు చేసింది.

80 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు

నేడో, రేపో వెలువడనున్న ఉత్తర్వులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 9 : జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ఓ కొలిక్కివచ్చింది. అయితే స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో మాత్రమే టీచర్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చేశారు. అత్యధికంగా వేంసూరు మండలంలో 8 మంది, ఎర్రుపాలెంలో 21 మంది టీచర్లను ఇతర మండలాల్లో ఎక్కువగా పాఠశాలల నుంచి డిప్యూటేషన్‌పై నియమిస్తున్నారు. వీటితోపాటు ఖమ్మం రూరల్ మండలం, తల్లాడ, చింతకాని, ముదిగొండ మండలాల్లో మార్పులు ఉండనున్నాయి. మొత్తంగా 80 మంది ఉపాధ్యాయులను వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఇతర పాఠశాలల్లో నియమించనున్నారు. బుధ, గురువారాల్లో వీటికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నది. మంగళవారం డీఈవో కార్యాలయంలో ఏఎంవో రవికుమార్, ఏపీవో శ్రీనివాస్, కార్యాలయ ఉద్యోగులు జీఎస్ ప్రసాద్, నందకిశోర్‌లతో డీఈవో సమావేశమై సర్దుబాటులో ప్రతిబంధకాలు రాకుండా పకడ్బందీగా చేయాలని సూచించారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్‌కు 83 మంది అర్హత

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 9: నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1కి శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 240 మందికి 83మంది ప్రిలిమ్స్‌లో ఎంపికై మెయిన్స్‌కి అర్హత సాధించినట్లు సంస్థ డైరెక్టర్ జీ శ్రీలత మంగళవారం తెలిపారు. నాణ్యమైన శిక్షణతో పాటు మెటీరియల్, మాక్ టెస్ట్‌లు, వీక్లీ టెస్ట్‌లు, గ్రాండ్ టెస్ట్‌లు అభ్యర్థుల ఫలితాలకు దోహదపడ్డాయన్నారు.

ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్టు హతం

కొత్తగూడెం క్రైం, జూలై 9 : భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతిచెందింది. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. చోటేబేధియ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బినాగుండా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో జిల్లా రిజర్వు గార్డ్స్(డీఆర్‌జీ), బస్తర్ ఫైటర్స్, బీఏఎస్ఎఫ్ 30వ, 94వ కార్ప్ ఫోర్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో బినాగుండా అడవుల్లో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య సుమారు 20 నిమిషాలపాటు భీకరపోరు సాగింది. భద్రతా దళాల తాకిడి పెరగడంతో మావోయిస్టులు తాళలేక కాల్పులు జరుపుతూనే అటవీ మార్గంలోకి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనా స్థలం నుంచి ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఓ మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఒక 303 రైఫిల్, ఒక 315 బోర్ రైఫిల్, భారీగా ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. మృతిచెందిన మహిళా మావోయిస్టు పీఎల్‌జీఏ 5వ కంపెనీకి చెందినట్లు పోలీసులు గుర్తించారు.

మాలలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

అశ్వారావుపేట ఎస్సై ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

బుద్ధవనం ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య

ఖమ్మం సిటీ, జూలై 9: మాలలు సామాజికంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని ప్రముఖ సామాజిక విశ్లేషకులు, బుద్ధవనం ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. యూనిట్ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా సమితి తృతీయ వార్షికోత్సవ సభ మంగళవారం నగరంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. తొలుత సంఘం జెండాను ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య మాట్లాడుతూ.. మాల కులస్థులు ఏ వర్గానికీ తల వంచి బతకాల్సిన అవసరం లేదన్నారు. అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మాల అయినప్పటికీ ఆయన మృతిపై మాల కులస్థులు, మాల సంఘాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఆత్మహత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. సామాజిక విశ్లేషకులు బోనిగెల రామారావు, న్యూరో సర్జన్ జగదీశ్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ బాబు రత్నాకర్, సంఘం బాధ్యులు మధు, కోటేశ్వరరావు, బాబురావు, కనకయ్య పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 9 : ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా.. కలెక్టరేట్ వద్ద విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, నాగుల్ మీరా, శివనాయక్, కౌశిక్, గౌతమ్, రాకేష్, ప్రతాప్, ప్రభాస్, రోహిత్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రజిస్ట్రీ సం. డీ.ఎల్.- 33004/99 | రిజిస్టర్ నం. డి.ఎల్-33004/99

భారత का राजपत्र

భారత రాజపత్రం

సీ.జీ.-డీ.ఎల.-అ.-15062024-254732
సిజి-డిఎల్-ఇ 15062024-254732
అసాధారణ
విశేష పత్రం
భాగ II—ఖణ్ డ 3—ఉప-ఖణ్ డ (ii)
పార్ట II – సెక్షన్ 3 – సబ్ సెక్షన్ (ii)
ప్రాజధకార సే ప్రకాజిత
అధికారిక ప్రకటన

సం. 2175] నయీ దిల్లీ, బృహస్పజతవార, జూన 13, 2024/జ్యేష్ఠ 23, 1946
నం. 2175) న్యూ ఢిల్లీ, గురువారం, జూన్ 13, 2024/జ్యేష్ఠ 23, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన
న్యూ ఢిల్లీ, 13 జూన్, 2024

S.O.2282(E)–జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్–సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగానిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో (నిజామాబాద్ రోడ్డు, కోరుట్ల, తెలంగాణ–505326) తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 69.300 నుండి కి.మీ. 86.040 వరకు భూమి విస్తరణలో ఎన్‌హెచ్ 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ.వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజ్‌పయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

పేర్కొన్న భూమిపై ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు సదరు చట్టంలోని సెక్షన్ 3ఏలోని సబ్–సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశానికి సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా **రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) NHAI,** కోరుట్ల జగిత్యాల జిల్లా, తెలంగాణ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్పు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్–సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్పు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 55 నుండి కి.మీ. 69.25 వరకు (RJX9+Q73 నిజామాబాద్ రోడ్డు, ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్, మెట్‌పల్లి, తెలంగాణ–505325) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్–63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: జగిత్యాల
పబ్లికేషన్ తేదీ: 13-06-2024
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showfile.cshtml?TAB=bGFfVGhyZWVBX2ZpbGVz&fk=bm90aWZpY2F0aW9uX2lk&fkid=Njg1MjE=&EncHid=964555177

[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A2]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, కోరుట్ల (ఎన్‌హెచ్–63)



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ASIAN Bhuvanagiri Planet పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN SHIVA GANGA శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN దివ్యశ్రీ RADHIKA దివ్యశ్రీరాధిక - కాప్రా
JP జెపి ఎ/సి - చందానగర్
ASIAN Dhan Dhanya షా కాంప్లెక్స్ - చింతల్
ASIAN cine మూవీమార్ట్ - ఆర్.సి.పురం
ASIAN SURYA KIRAN ఎం.జె.ఆర్ - నారపల్లి
RASADA ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR సెకెండ్ మాల్ - కూకట్‌పల్లి(4D)(X తెలుగు)
PVR గలేరియా - పంజాగుట్ట

AMB ఎఎంబి ఎ/సి - అమీర్‌పేట్
PVR ఎర్రమంజిల్ (4D)(X తెలుగు)
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకానిక్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్ఇ ఎ/సి - మల్లాపూర్
CCPL బులు మూల్ - కూకట్‌పల్లి
CCPL CCPL - మల్కాజ్‌గిరి
CCPL డి.ఎస్.ఎల్ - ఉప్పల్
CCPL మంత్రిమాల్ - అత్తాపూర్
CCPL శుభ ఎ/సి - శంషాబాద్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బడేపల్లి
మీరజ్ సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా - మియాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్తన్‌చెర్వు మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME సైబర్‌మాల్ - సనత్‌నగర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
టివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
CPR జిపిఆర్ - కూకట్‌పల్లి

అంజలి 70 ఎంఎం ఏ/సి- సికింద్రాబాద్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
పినీటౌన్ ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఏ/సి- బోరబండ
సాయిరాం 70 ఎంఎం ఏ/సి- మల్కాజ్‌గిరి
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట
శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా
SVC లక్ష్మి 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం
సన్‌షైన్ సన్‌షైన్- ఖైరతాబాద్
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి- మాదాపూర్
లక్ష్మీకళా CINEPRIDE -మూసాపేట్

విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఏ/సి- చిలకలగూడ
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
శ్రీలక్ష్మి కళామందిర్ 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
శ్రీప్రేమ 70 ఎంఎం ఏ/సి- తుక్కుగూడ
తాక్యాలి 70 ఎంఎం ఏ/సి- ఇసిఐఎల్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- అలియాబాద్
శివరంజిని 70 ఎంఎం ఏ/సి- ఇన్నాపూర్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- తూప్రాన్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- గుమ్మడిదల
సంతోష్ 70 ఎంఎం ఏ/సి- ఇబ్రహీంపట్నం

హిందీ వెర్షన్
ముక్తా ఎ౨ రామకృష్ణ 35 ఎంఎం ఏ/సి-అబిడ్స్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
అపర్ణ సనీమాస్-నల్లగండ్ల

తమిళ్ వెర్షన్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
RASADA ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌ప